2014 డిసెంబర్ 29

## సృష్టి రచయితతో ఒక రాయల్ పిల్లవాని యొక్క ఆత్మిక సంభాషణ స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

నేను ఒక రాయల్ పిల్లవాడిని. నేను పవిత్రతా స్మృతి తిలకాన్ని, విశ్వ కళ్యాణం యొక్క బాధ్యత కిరీటాన్ని, బాప్ దాదా హృదయ సింహాసనం యొక్క స్మృతిని  జ్ఞాపకం చేస్తున్నాను.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

బాబా మీరు సృష్టి యొక్క రచయిత. నేను మీతో ఒక లోతైన సంబంధాన్ని అనుభవం చేసుకుంటున్నాను. బాబా మీ  పిల్లవానిగా అవడంతో, నాకు ఈ ప్రపంచంలో  ఏ వస్తువు యొక్క అప్రాప్తి లేదు.  నా బాబా... గుడ్ మోర్నింగ్

### అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

నీవు విశ్వ రచయిత మరియు ఈశ్వరీయ పరివారం యొక్క సభ్యుడిగా అవడం ద్వారా సర్వ ప్రాప్తుల యొక్క జీవనం లభించింది. నీవు ఎవరు అనేది గుర్తుంచుకొన్నట్లయితే విస్మృతి నుంచి ముక్తుడిగా అవుతావు. నీవు నీ నిజ స్వరూపాన్ని స్మృతిలోకి తీసుకువచ్చి యజమానిగా అవ్వు.

## ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

## బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా  బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

నీవు అవినాశి సంతోషం యొక్క భాగ్యం కలిగిన ఆత్మవు. నీ నుంచి "ఎందుకు" అనే పాట ఇప్పుడు సమాప్తం అయిపోయింది మరియు ప్రతి రోజు నీవు "వాహ్ బాబా", "వాహ్ నా భాగ్యం" మరియు "వాహ్ నా మధురమైన పరివారం" అనే పాట పాడుతున్నావు.

## బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని, ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపము లో ఇస్తున్నాను...  నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

## నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. నేను మానసికంగా కాని, భౌతింగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించు కుంటున్నాను. నేను ఎవరిలోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? నేను చేసిన కర్మలను చార్ట్  లో రాసి  30 నిమిషాల  యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.